ప్రజాశక్తి

శుక్రవారం 28 ఏప్రిల్ 2023

5

కాకినాడ

అంకితభావంతో పనిచేయాలి

ప్రజాశక్తి - కోటనందూరు


నియామక పత్రాలు అందజేస్తున్న మంత్రి రాజా

అంగన్‌వాడీ సిబ్బంది అంకితభావంతో పనిచేసే ప్రభుత్వానికి మంచి కీర్తి సంపాదించే దిశగా పని చేయాలని రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. తుని, కోటనందూరు తొండంగి మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులకు నూతనంగా ఎంపికైన అర్హులకు ఉద్యోగ నియామకా పత్రాలను మంత్రి దాడిశెట్టి రాజా అందజేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ తుని ప్రాజెక్టు సిడిపిఒ కె.నాగలక్ష్మి,, అసిస్టెంట్ సిడిపిఒ ఎం. నిహారిక, సూపర్‌వైజర్ విజయలక్ష్మి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న దువ్వ శేషబాబ్జి

కార్మికులు హక్కులతో పాటు
ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి
మేడే విజయవంతం చేయాలని ప్రజా సంఘాల పిలుపు

ప్రజాశక్తి - పిఠాపురం

జన విజ్ఞాన వేదిక, మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మేడే పురస్కరించుకొని మేడే వర్ధిల్లాలి కార్మికుల ఆరోగ్యాన్ని కాపాడుకుందాం నినాదంతో గురువారం సూర్య గ్రంథాలయంలో అవగాహన సదస్సు మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్ సూర్య నారాయణ అధ్యక్షతన జరిగింది. వివిధ ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ రోజువారి కూలి పనులు చేస్తూ తెచ్చుకుంటున్న సగం డబ్బులు మద్యానికే ఖర్చు చేస్తున్నారని అన్నారు, ఇటీవల కాలంలో నిత్యవసర వస్తువుల ధరలు పెరగడంతో పాటు విద్య, వైద్యం ఖర్చులు విప రీతంగా పెరగడంతో కార్మికులు తీవ్ర ఆందోళన గురవుతున్నారన్నారు, మద్యం సేవించడం వలన కార్మికులు అనారోగ్యాలు గురై అతి చిన్న వయసులోనే చనిపోతున్నారని కార్మికులు మద్యం సేవించకుండా కుటుంబమంతా ఆరోగ్యంవంతమైన పౌష్టికాహారం తీసుకో వాలన్నారు, ప్రతి కార్మికుడి కుటుంబం మేడేను పండుగలాగా జరుపుకోవాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు, కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు డి శేషు బాబ్జి, జెవివి జిల్లా అధ్యక్షులు కెఎంఎంఆర్ ప్రసాద్, మద్యపానం వ్యతిరేక ప్రచార కమిటీ జిల్లా గౌరవ అధ్యక్షులు వి.సత్యనారాయణ రెడ్డి, జనవిజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు కె అప్పారావు, ఏలేటి నానిబాబు, కరుణ రాజ్, న్యాయవాది కొంగు నూకరాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు దేగల సత్తిబాబు, కొయ్యల రమణ, మాల మహా గర్జన రాష్ట్ర అధ్యక్షుడు దానం లాజర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

సామర్లకోట హమాలిస్ యూనియన్ అధ్యక్షులు నాళం సత్యనారాయణ మేడేను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గురువారం హమాలీ సభ్యులకు నిర్వహించిన సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన హమాలీస్ గౌరవ అధ్యక్షులు సిఐటియు జిల్లా కార్యదర్శి బాలం శ్రీనివాస్ మేడే కరపత్రాలను ఆవిష్కరించి మేడే ప్రాధాన్యత గురించి సభ్యులకు వివరించారు. కార్మికులంతా ఐక్యతతో ఈ మేడే స్ఫూర్తితో మన హక్కులు కాపాడు కోవాలని ప్రతీ కార్మికుడు తన ఇంటిపై కార్మిక జెండా, సిఐటియు జెండా ఎగుర వేయాలని హమాలీ సభ్యులకు ఆయన పిలుపునిచ్చారు సమావేశంలో హమాలీ రాష్ట్ర కార్యదర్శి విప్పర్తి కొండలరావు, యూనియన్ ప్రధాన కార్యదర్శి వి. అప్పలరాజు, కోశాధి కారి బి. ఆదినారాయణ, పి. సత్తిబాబు, వి. గోవిందు, కె. దుర్గాప్రసాద్,యు. సతీష్,బి. భాస్కర్, ఎ.అర్జున్, బి. వాసు, హమాలీ సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి లక్ష్యాల సాధనకు కృషి

అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ కృతికా శుక్లా

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లాలో చిన్నారులు, గర్భిణులకు సక్రమం పౌష్టికాహారం రక్తహీనత లోపాన్ని అధిగమించేందుకు దోహదపడుతుందని, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు క్షేత్రస్థాయి సిబ్బంది కషి చేయాలని జిల్లా కలెక్టర్ కతికా శుక్లా అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్ రెడ్డి రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారులతో కలిసి గురువారం అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డా. కతికా శుక్లా జాయింట్ కలెక్టరు ఎస్.ఇలక్కియ, ఇతర జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. సుస్థిర అభివద్ధి లక్ష్యాలు, వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి కోవిడ్ పరీక్షలు, ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్, ఫీవర్ సర్వే, ఎన్సీడీ సర్వే వివరాలు, పారామెడికల్ సిబ్బంది, వైద్యుల నియామకం, మహిళా శిశు సంక్షేమానికి సంబంధించి అంగన్వాడీ ఖాళీల భర్తీ, పాఠశాల విద్యా శాఖకు సంబంధించిన డ్రాప్ అవుట్స్, జగనన్న విద్యా కానుక, మన బడి నాడు-నేడు, మౌళిక సదుపాయాల కల్పన, గ్రామ, వార్డు సచివాలయాల్లో స్పందన, గడప గడపకు మన ప్రభుత్వం అర్జీల పరిష్కారం, ఇతర ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలపై సీఎస్ జవహర్ రెడ్డి కలెక్టర్లతో సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టరు కతికా శుక్లా అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత అంశమైన సుస్థిర అభివద్ధి లక్ష్యాల సాధనకు అధికారులు ప్రత్యేక దష్టి పెట్టాలన్నారు. బరువు తక్కువ చిన్నారులు, కిశోర బాలికలు, గర్భిణీ స్త్రీలు రక్తహీనతకు గురికాకుండా సక్రమంగా పౌష్టికాహారం అందించాలన్నారు. సుస్థిర అభివద్ధి లక్ష్యాల సాధనకు వివిధ విభాగాల అధికారులు క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుని పని చేయాలని జిల్లా కలెక్టరు కతికా శుక్లా తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్వో కె.శ్రీధర్ రెడ్డి, సీపీవో పి.త్రినాథ్, డీఈవో కెవిఎస్.అన్నపూర్ణ, డీఆర్‌డిఏ పీడీ కె.శ్రీరమణి, డీఎం అండ్ హెచ్వో డా. ఆర్.రమేష్, డీసీహెచ్ఎస్ డా. పీబీ విష్ణువర్ధిని, ఆరోగ్యశ్రీ సమన్వయకర్త డా పి.రాధాకష్ణ, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, వికాస పీడీ కె.లచ్చారావు, సోషల్ వెల్ఫేర్ జేడీ జే.రంగలక్ష్మీదేవి, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, కాకినాడ, పెద్దాపురం డీఎల్డీవోలు తదితరులు హాజరయ్యారు.

భగీరథ సంకల్పబలం స్ఫూర్తిదాయకం

భగీరథ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎంపి గీత, కలెక్టర్ కృతికా శుక్లా, ఎంఎల్‌ఎలు కన్నబాబు, ద్వారంపూడి

ఘనంగా మహర్షి భగీరథ జయంతి

ప్రజాశక్తి - కాకినాడ

పవిత్ర గంగను దివి నుంచి భువికి తీసుకొచ్చిన మహర్షి భగీరథుని సంకల్ప బలం, పట్టుదల ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, మహర్షి భగీరథుని దీక్షా దక్షతను ఎంపి, కలెక్టరు, ఎంఎల్‌ఎలు స్మరించుకున్నారు. మహర్షి భగీరథ జయంతిని పురస్కరించుకుని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం కాకినాడ నగరం 9వ డివిజన్లోని గుడారిగుంట, సగరుల రామాలయం వద్ద ఉన్న శ్రీ భగీరథ మహర్షి విగ్రహానికి కాకినాడ ఎంపి వంగాగీత, జిల్లా కలెక్టర్ కతికా శుక్లా, కాకినాడ రూరల్, సిటీ ఎంఎల్‌ఎలు కురసాల కన్నబాబు, ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కుడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, సగర సంఘ ప్రతినిధులు ఇతర ప్రజాప్రతినిధులు పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారి పి.సత్యరమేష్, బిసి కార్పొరేషన్ ఇడి ఎస్.వి.ఎస్.సుబ్బలక్ష్మి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సగర సంగం అధ్యక్షులు కటారి త్రిమూర్తులు, సగర సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు. **పెద్దాపురం** శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి పాలంకి నాగరాజు, మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్,కనకాల మహాలక్ష్మి ల ఆధ్వర్యంలో, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిపి పెంకే సత్యవతి, జడ్‌పిటిసి గవరసాన సూరిబాబుల ఆధ్వర్యంలో భగీరథుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జె సురేంద్ర,ఎండిఓ కార్యాలయం ఏవో వి శ్రీనివాస్,వైస్ ఎంపిపి మిరియాల రాజా, పలువురు కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు పాఠకులు పాల్గొన్నారు. **సామర్లకోట రూరల్** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ డి శ్రీలలిత, ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు ఎంపిడిఒ కార్యాలయం ఎఒ విప్పర్తి వీర సాయిబాబు, ఇన్‌చార్జి ఇఒపిఆర్‌డి కె శ్రీహరి, ఎంపిడిఒ కార్యాలయం సిబ్బంది, ఉద్యోగులు భగిరథుని చిత్రపటానికి నివాళు లర్పించారు.

భద్రత నడుమ ఇవిఎంల తరలింపు

పోలీసు బందోబస్తు మధ్య ఈవిఎంలు తరలిస్తున్న అధికారులు, వివిధ పార్టీల నాయకులు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఖాళీగా ఉన్న ఎంపిటిసి, జడ్‌పిటిసి, సాధారణ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గురువారం ఇక్కడ ఉన్న ఇవిఎంలను పటిష్ట బందోబస్తుతో వివిధ ప్రాంతాలకు తరలించారు. గత ఎన్నికల సమయంలో ఎన్నికల కమిషన్ సమకూర్చిన అదనపు ఇవిఎంలు కార్పొరేషన్ కార్యాలయంలో భద్రపరిచారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా ఆదేశాల మేరకు వీటిని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌ను తెరిచి ఆయా ప్రాంతాలకు పంపారు. అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు పర్యవేక్షణలో నగరపాలక సంస్థ కార్యదర్శి ఎం.ఏసుబాబు, మేనేజర్ కర్రి సత్యనారాయణ, సూపరింటెండెంట్లు ఏర్పాట్లు పర్యవేక్షించారు. రాజకీయ పార్టీలకు సంబంధించి వైసిపి రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి రావూరి వెంకటేశ్వర రావు, టిడిపి ప్రతినిధి గదుల సాయిబాబా, బిఎస్‌పి ప్రతినిధి అప్పారావు సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లను తెరిచి బ్యాలెట్ బాక్సులను తరలించిన అనంతరం వీరి సమక్షంలో సీల్ వేశారు.

నేడు కలెక్టరేట్‌లో ఎస్‌సి,ఎస్‌టిల ప్రత్యేక స్పందన

ప్రజాశక్తి - కాకినాడ

ఎస్‌సి, ఎస్‌టి ప్రజా సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేయబడిన ప్రత్యేక స్పందన శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుండి 4 గంటల వరకు, ప్రభుత్వ ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేయబడిన ప్రత్యేక స్పందన కార్యక్రమం అదే రోజు సాయంత్రం నాలుగు గంటల నుండి ఐదు గంటల వరకు స్థానిక కలెక్టరేట్ స్పందన హాల్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ నిలుపుదల

ప్రజాశక్తి - సామర్లకోట

పట్టణంలోని స్థానిక ఇండస్ట్రియల్ ఏరియా , వి డి ఓ ట్రైనింగ్ సెంటర్, వి బి ఆర్ ఐ సెంటర్లలో శుక్రవారం ట్రీ కటింగ్ పనుల కారణంగా విద్యుత్తును నిలుపుదల చేయనున్నట్లు ఎల్ ఏఈ జీ ప్రసాద్ తెలిపారు.దానికి గాను ఇండ స్ట్రియల్ ఏరియాలోని యజమానులు అందరూ సహకరించాలని కోరారు.

'శ్రీ సూర్య' విజయకేతనం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిబ కనపరిచినట్లు ఎర్రవరం శ్రీ సూర్య విద్యాసంస్థల కరస్పాండెంట్ కె వి వి సత్యనారాయణ తెలిపారు. ఎంపీసీ రెండో సంవత్సరం ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థిని కర్రి సత్యసాయి వినీత 986/1000 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందింది అన్నారు. ఎంపీసీ మొదటి సంవత్సరంలో మజ్జి లక్ష్మి 465/470, హర్ష శ్రీ మధు 462/470 మార్కులు సాధించడం ద్వారా తమ కళాశాలకు మంచి గుర్తింపు తెచ్చార న్నారు. తక్కువ ఫీజులతో గ్రామీణ ప్రాంతంలో విద్యనందిస్తున్న శ్రీ సూర్య విద్యాసంస్థల విద్యార్థులు విశేష ప్రతిభ కనపరచడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థినులను కరస్పాండెంట్ తో పాటు, ప్రిన్సిపల్ ఎలమంచిలి శేఖర్, వైస్ ప్రిన్సిపాల్ ఎన్ సత్యనారాయణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి శ్రీరామ్, అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు అభినందించారు.

29న నవోదయ ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట ప్రభుత్వ హైస్కూల్‌లో ఈ నెల 29వతేదీ శనివారం నవోదయ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ఎంఇఒ వై శివరామ కృష్ణయ్య గురువారం చెప్పారు. నవోదయ విద్యాలయ పెద్దాపురం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పరీక్షకు 325 మంది విద్యార్థులు హాజరు అవుతారని, సెంటర్ లెవిల్ పరిశీలకులుగా ఎం.భాస్కరరావు, చీఫ్ సూపరింటెండెట్‌గా ఎన్. కొండారెడ్డి వ్యవహరిస్తారని ఆయన వివరించారు.

బిజెపి ఓటమితోనే ప్రభుత్వ రంగ పరిరక్షణ

ప్రజాశక్తి - పెద్దాపురం

బిజెపి ఓటమితోనే ప్రభుత్వ రంగ పరిరక్షణ జరుగుతుందనిప్రభుత్వ రంగాన్ని పరిరక్షించుకునేందుకు బిజెపిని ఓడించాలని సిపిఎం శాఖా కార్యదర్శి కేదారి నాగు అన్నారు.గురువారం పెద్దాపురం మండలం దివిలి

చంద్రమాంపల్లి లో ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు

- చంద్రమాంపల్లి లో సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ప్రచార బేరి సందర్భంగా ఆయన మాట్లాడారు. బిజెపి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేదన్నారు. రాష్ట్రానికి సంబంధించి ప్రత్యేక హెూదా, విభజన హామీలు ఏ ఒక్కటి అమలు కాలేదన్నారు. మోడీ ప్రధానిగా 8 ఏళ్ల కాలంలో లక్ష కోట్లు పైగా అప్పు చేశారన్నారు. అన్ని రకాల పన్నులు పెంచి, దేశ సంపదను కార్పొరేట్లకు పంచిపెడుతున్నారన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు రాబోయే ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు, సిపిఎం నాయకులు సిరపరపు శ్రీనివాస్, మంతెన సత్తిబాబు, పాపేశ్వరరావు, రామిశెట్టి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం అంగన్‌వాడీ ప్రాజెక్టు పరిధిలో నాలుగు అంగన్‌వాడీ ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయని సిడిపిఒ జి ఉష తెలిపారు.పెద్దాపురం మండలం రాయభూపాలపట్నం 5 వ నెంబర్ కేంద్రం (జనరల్), పులిమేరు 4 నెంబర్ కేంద్రం(బి సి- డి), కిర్లంపూడి మండలం ఎస్ఆర్ పాలెం 3వ నెంబర్ కేంద్రం(బిసి-ఈ),ఏలేశ్వరం మండలం ఎర్రవరం లోని 3వ నెంబర్ కేంద్రం (ఎస్ సి)లకు కేటాయించబడ్డాయన్నారు. ఈ పోస్టులకు అర్హులైన మహిళలు తమ కుల, నివాస, విద్యార్హతల ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

సమ్మర్ క్యాంపు పోస్టర్ ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

సమ్మర్ క్యాంపు పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మే 7వ తేదీ నుండి జూన్ 15 వ తేదీ వరకు చదువుకునే బాలలకు నిర్వహించే సమ్మర్ క్యాంపు గోడ పత్రికను గురువారం ఆవి ష్కరించారు. స్థానిక వరహాలయ్య పేట లోని యాసలపు సూర్యారావు భవ నంలో సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ జోష్యుల కృష్ణ బాబు అధ్యక్షతన జరిగిన సభలో మన పెద్దాపురం ఫేస్బుక్ అడ్మిన్ పెదిరెడ్డి నరేష్ ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి బుద్ధా శ్రీనివాస్ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో బాలలకు వినోదంతో పాటు విజ్ఞానం, వికాసం పెంపొందించేందుకు సైన్స్ ప్రయోగాలు, మ్యాథ్స్,సెల్ఫ్ డిఫెన్స్, కార్టూన్స్,ఇంగ్లీషు, చిత్రలేఖనం తదితర అంశాలపై బాలలకు శిక్షణ ఇస్తారన్నారు. మే నెల 5వ తేదీలోగా తల్లిదండ్రులు తమ పిల్లల పేర్లు నమోదు చేయించు కోవాల న్నారు. వివరాలకు 9441709187, 7901697939 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

విద్యార్థిని శ్రీబాంధవిని అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ నాగబాబు, ఎఒ సత్యనారాయణ , అధ్యాపక సిబ్బంది

ఇంటర్‌లో ప్రగతి విద్యార్థిని
శ్రీబాంధవికి స్టేట్ ఫస్ట్ ర్యాంక్

ప్రజాశక్తి - సామర్లకోట

ఇంటర్మీడియట్ ఫలితాలలో స్థానిక ప్రగతి కాలేజీకి చెందిన విద్యార్థిని కె.శ్రీ బాంధవి ఎంపిసి విభాగంలో 470 మార్కులకు 467 మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించినట్లు ప్రగతి విద్యాసంస్థల చైర్మన్ నూతలపాటి పూర్ణచంద్రావు తెలియజేశారు. ప్రగతి విద్యా సంస్థల ఎఓఎం ఎస్.అనిల్ బాబు గురువారం విద్యార్థినికి, ఆమె తల్లిదండ్రులు సర్వేశ్వరరావు,విజయలక్ష్మి లకు స్వీట్లు పంచి ఆనందాన్ని వ్యక్తం చేశారు. రానున్న విద్యా సంవత్సరంలో కూడా అత్యున్నత మార్కులు సాధించి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఈ విజయానికి కృషి చేసిన అధ్యాపక బృందానికి విద్యార్థిని తల్లిదండ్రులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ఎఒ సిహెచ్ఆర్ సత్యనారాయణ, ప్రిన్సిపాల్ జి నాగబాబు, అధ్యాపకులు డి.కృష్ణ, జి.సురేష్, జయబాబు, గణేష్, ఎల్ఎస్ ఆర్ కుమార్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఎంఎల్ఎ శంకుస్థాపనలు

వాటర్ ట్యాంకు నిర్మాణానికి శంకు స్థాపన చేస్తున్న ఎంఎల్ఎ సతీష్ కుమార్

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్ళరేవు మండలం గాడిమొగ, కోరంగి పంచాయతీలలో కోటి 35 లక్షల అభివృద్ధి పనులకు ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్ శంకుస్థాపనలు చేశారు. గాడిమొగ పంచాయతీ పెద వలసలలో జల జీవన్ మిషన్ నిధులు రూ. 35 లక్షలు, గాడిమొగ లో రూ. 72 లక్షల జల జీవన్ మిషన్ నిధులతో నిర్మించే ఇంటింటికి కుళాయి పథకంలో భాగంగా నిర్మించబోయే వాటర్ ట్యాంకులకు ఎంఎల్ఎ భూమి పూజ చేశారు. కోరంగి పంచాయతీ, చిన్న బొడ్డు వెంకటయ్య పాలెంలో రూ. 28 లక్షలతో నిర్మించే రోడ్డు పనులకు ఎంఎల్ఎ సతీష్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమా లలో ఎంపిపి రాయుడు సునీత, జడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, సర్పంచ్ లు కామాడి గోవలక్ష్మి, పెయ్యల మంగేష్, వైస్ ఎంపీపీ కొపనాతి లలిత, ఉప సర్పంచ్ లు కొక్కిలిగడ్డ లోకేష్, కామాడి భైరవమూర్తి, ఎంపీటీసీలు చెక్క కామేశ్వరరావు, పాలెపు పోసయ్య, అధికారులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపాల్, అధ్యాపకులు

'కెఎస్‌ఎన్'కు ర్యాంకుల పంట

ప్రజాశక్తి - సామర్లకోట

ఇంటర్మీడియట్ ఫలితాలలో స్థానిక కేఎస్ఆర్ కళాశాల విద్యార్థులు మంచి ర్యాంకులను సాధించారని కళాశాల ప్రిన్సిపల్ ఆర్.రాధాకృష్ణ గురువారం తెలియజేశారు. ఎంపిసి విభాగంలో పి తులసి 463, ఎస్.వినిష్ట 462, ఎస్.దివ్య 461, కె.సాయి పూజిత 461, డి.హారిణి 461, సాయి ప్రజ్ఞ 460, వాస ప్రవల్లిక 459, టి.సరిత 459, ఆర్.విజయలక్ష్మి 459 మార్కులతో విజయం సాధించినట్టు తెలిపారు. సీనియర్ ఇంటర్ విభాగంలో పి.అమూల్య 983, డి తనుజ 983, కెవిఎస్ శ్రావణ్ 981 అత్యున్నత మార్కులు సాధించాలని తెలిపారు. ఈ ఘనవిజయం సాధించిన విద్యార్థులకు, శిక్షణ ఇచ్చిన అధ్యాపక బృందానికి, సహకరించిన తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో కరస్పాండెంట్ కెవి కుమారి, డైరెక్టర్ శ్రీను, ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, ఎఒ వెంకటేశ్వరరావు తదితరులు విద్యార్థులను అభినందించారు.

అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

ప్రజాశక్తి - సామర్లకోట

పట్టణంలోని స్టేషన్ సెంటర్లోని రింగ్ సెంటర్‌లో రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించి విగ్రహ ఏర్పాటుకు అనుమతిని ఇవ్వాలని స్థానిక 4వ వార్డు కౌన్సిలర్ పిట్టా సత్యనారాయణ మున్సిపల్ కమిషనర్ నయీం అహ్మద్ కు వినతి పత్రాన్ని అందజేశారు.

కార్టూ'నిజం'



ఇంటర్ ఫలితాల్లో ఆదిత్య జయకేతనం

ప్రజాశక్తి - కాకినాడ

ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ప్రథమ ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఆదిత్య జయ కేతనం ఎగురవేసిందని ఆదిత్య వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి తెలియజేశారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో ఎన్.భాస్కర లక్ష్మి 470 మార్కులకు 466 మార్కులు సాధించి రాష్ట్రంలో అత్యుత్తమ స్థానాన్ని దక్కించుకోగా, నలుగురు 465 మార్కులు, 24 మంది 464 మార్కులు సాధించారని తెలియజేశారు. బైపిసి విభాగంలో ఎన్.సాత్విక 440 మార్కులకు గాను 432 మార్కులు, బివి కష్ణ తేజస్విని 500 మార్కులకు గాను 488 మార్కులు, 487 మార్కులు ఒకరు, 486 మార్కులు ఇద్దరు సాధించారని తెలియజేశారు. సీనియర్ ఇంటర్లో బైపిసి విభాగం నుండి ఎన్.కష్ణ తులసి 1000 మార్కులకు గాను 991 మార్కులు, జె. భవ్య దత్త శ్రీ వెయ్యి మార్కులకు గాను 990 మార్కులు సాధించి రాష్ట్రంలో అత్యుత్తమ స్థానాన్ని దక్కించుకుకోగా, ఇదే విభాగంలో ముగ్గురు 989 మార్కులు, నలుగురు 988 మార్కులు, ఎనిమిది మంది 985 మార్కులు సాధించారని తెలియజేశారు. అలాగే బైపిసి విభాగంలో ఎన్.సవ్యశ్రీ 1000 మార్కులకు గాను 989 మార్కులు సాధించగా, ఒకరు 987 మార్కులు, ఇద్దరు 986 మార్కులు, ఇద్దరు 985 మార్కులు సాధించారని తెలియజేశారు

అలాగే ఎంపిసి విభాగంలో లక్ష్మీ ప్రియ సాత్విక వెయ్యి మార్కులకు గాను 981 మార్కులు సాధించారని, జిఎన్ఎస్ కార్తీక్ 980 మార్కులు, 976 మార్కులు ఇద్దరు సాధించారని తెలియజేశారు.

ఈ విజయాలు ఆదిత్య విద్య పాఠవాన్ని మరొకసారి రుజువు చేశాయని ఇంటర్ ఫలితాల్లో ఘనవిజయాన్ని సాధించిన విద్యార్థులకు ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ ఎన్ శేషారెడ్డి అభినందించారు. ఆదిత్య విద్య సంస్థల సెక్రటరీ వైస్ చైర్మన్ ఎన్ సతీష్ రెడ్డి జూనియర్ కళాశాలల కోఆర్డినేటర్ కె లక్ష్మీకుమార్, డైరెక్టర్లు ఎన్.రాఘవరెడ్డి, ఎన్‌పి గంగిరెడ్డి, ఐటిఐ ప్రిన్సిపాల్ జె. మెయినా, ఆదిత్య నిర్వహణలో గల ఇతర కేంద్రాలలో గల కళాశాలలో ప్రిన్సిపాల్‌లను విద్యార్థులను, శిక్షణ అందించిన అధ్యాపక బందాన్ని అభినందించారు.

కె.లక్ష్మీ సువర్ణ ఫస్ట్ బైపిసి (427)

పి.రూపస్‌జాన్‌రాజన్ ఫస్ట్ బైపిసి (425)

లాగిశెట్టి వేదిక ఫస్ట్ బైపిసి (420)

ఎన్ఎస్‌వి సందీప్ ఫస్ట్ ఎంపిసి(454)

విఎన్‌వి జగన్ ఫస్ట్ ఎంపిసి(447)

పిఎల్ తేజస్వనిసాయి ఫస్ట్ ఎంపిసి(446)

'అఖిల్' విద్యార్థుల విజయఢంకా

ప్రజాశక్తి - కాకినాడ

ఇంటర్ ఫలితాలలో అఖిల్ కాలేజ్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారని కాలేజ్ ప్రిన్సిపాల్ డైరెక్టర్ ఆండ్రా సూర్యనారాయణ తెలియజేశారు. సీనియర్ ఎంపిసి విభాగం నుంచి యండమూరి సాయి సిద్ధార్థ్ 973 మార్కులు, ఆర్వ సంహిత 949 మార్కులు, షీలా రూపేష్ 946 మార్కులు, శెట్టి గౌతం సాయి 942 మార్కులు సాధించా రన్నారు. బైపిసి విభాగంలో శెట్టి భూమిక 972 మార్కులు, ఎలుగుబంట్ల ముకాంబిక 971, చీడి మౌనిక 966, సురెడ్డి హరి చందన 964 మార్కులు సాధించారు జూనియర్స్‌లో ఎంపిసి విభాగంలో నర్సింగి సూరజ్ వెంకట సందీప్ 454, వానపల్లి నాగ వీరజగన్ 447, బచ్చు పి.ఎల్ .తేజస్విని సాయి 446 మార్కులు సాధించారు.

బైపిసి విభాగం నుంచి కోణాల లక్ష్మీ సువర్ణ 427, పాకలపాటి రూపస్ జాన్ రాజన్ 425, లాగిశెట్టి వేదిక 420 మార్కులతో విజయ ఢంకా మోగించిన విద్యా ర్థులకు, వారి తల్లిదండ్రులకు, కళాశాల అధ్యాపక బృందానికి డైరెక్టర్ అభినందనలు తెలిపారు.

నేరాలు ఘోరాలు

అదనపు కట్నం కోసం వేధింపులు... ఐదుగురిపై కేసు నమోదు

ప్రజాశక్తి - యానాం

అదనపు కట్నం కోసం ఒక మహిళను వేధిస్తున్న ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శేరు నూకరాజు తెలిపారు. యానాం గుమ్మళ్ల వీధికి చెందిన ఆకుల నాగదేవిని అమలాపురం తన అత్తవారింట్లో అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని తెలిపారు. ఆమె తల్లిదండ్రులను బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. ఆకుల నాగదేవి ఫిర్యాదు మేరకు భర్త గుండుమోగుల నాగబాబు, అత్త ఆదిలక్ష్మి, గొల్ల సూర్యకళ, గొల్ల దుర్గా ప్రసాద్, గుండుమోగుల సూర్యకాంతంపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. భర్త గుండుమోగుల నాగ బాబును అరెస్ట్ చేసి రిమాండ్ విధించినట్లు తెలిపారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి–గోపాలపురం

జగన్నాధపురం గ్రామంలో లారీ ఢీకొని ఒక వ్యక్తి మతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జీలుగుమిల్లి మండలం ఎర్రంపేట పంచాయతీ గ్రామానికి చెందిన చందమాల రాజేంద్రప్రసాద్ (48) రాజమహేంద్రవరం వెళ్లి తిరిగి బైక్‌పై వస్తుండగా జగన్నాధపురం బస్టాండ్ సమీపంలో జంగారెడ్డిగూడెం వైపు నుంచి వస్తున్న లారీ వేగంగా ఢీకొనడంతో రాజేంద్ర ప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె.రామకృష్ణ తెలిపారు.

కాలువలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

ప్రజాశక్తి–నిడదవోలు

శెట్టిపేట గ్రామంలో ఉన్న లాకుల వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని గురువారం స్వాధీనం చేసుకున్నట్లు నిడదవోలు టౌన్ ఎస్ఐ పి.నాగరాజు తెలిపారు. మతుని వయసు సుమారు 60 సంవత్సరాలు ఉండొచ్చని, వంటి మీద తెల్ల షర్టు, స్కార్ బొమ్మతో ఉన్న నిక్కరు ఉన్నాయని, ఎవరైనా గుర్తిస్తే 9440796660 నెంబరుకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్ఐ పి.నాగరాజు తెలిపారు.

ట్రైనీ కలెక్టర్ ప్రఖార్‌జైన్‌కు వీడ్కోలు సత్కరిస్తున్న సిబ్బంది

ట్రైనీ కలెక్టర్‌కు సత్కారం

ప్రజాశక్తి –సామర్లకోట రూరల్

సామర్లకోట మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్‌గా ఇండిపెండెంట్ చార్జి తీసుకుని 27 రోజుల శిక్షణను పూర్తిచేసుకున్న ట్రైనీ కలెక్టర్ ప్రఖర్ జైన్ ఐఎఎస్‌కు గురువారం సాయంత్రం మండల తహశీల్దార్ లక్ష్మీనరస కుమారి అధ్యక్షతన ఆయనను పూలమాలలు, దుశ్శాలువాలతో, మెమొంటోలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఆర్ శ్రీనివాసు, మండల ఆర్.ఐ రాజేష్, సర్వే డిప్యూటీ తహశీల్దార్, మండల సర్వేయర్, మండల పరిధిలో విఆర్‌ఒలు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

యానాం వార్తలు

ఎంఎల్ఏ అశోక్ ను సత్కరిస్తున్న మున్సిపల్ కమిషనర్ ద్విజ్ గోయల్

ఎంఎల్ఏను కలిసిన కమిషనర్

ప్రజాశక్తి - యానాం

స్థానిక ఎంఎల్ఏ కార్యాలయంలో ఎంఎల్ఏ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌ను నూతన మున్సిపల్ కమిషనర్ ద్విజ్ గోయల్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో సత్కరించారు. అనంతరం యానాం సమస్యలపై చర్చించారు. . డిజిటల్ క్యాంపైనింగ్ ద్వారా పారిశుద్ధ్యం, ప్లాస్టిక్ నిషేధం, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తామని, సమస్యలపై తక్షణ చర్యలు చేపడతామని మున్సిపల్ కమిషనర్ ద్విజ్ గోయల్ ఎంఎల్ఏకు తెలిపారు. అనంతరం ఎంఎల్ఏ అశోక్ మున్సిపల్ కమిషనర్‌ను సత్కరించారు.కార్యక్రమంలో మేనేజర్ ఖండవల్లి రామకృష్ణ, ఎఇ రాము పాల్గొన్నారు.

డ్రైనేజీలు, రోడ్లు నిర్మించాలని వినతి

స్థానిక అబ్దుల్ కలాం నగర్,మెట్ట గార్డెన్, బల్లియ్య గార్డెన్ తదితర వీధుల్లో డ్రైనేజ్, రోడ్డు, విద్యుత్ పోల్స్ లేక ఇబ్బందులు పడుతున్నామని వెంటనే నిర్మాణం చేపట్టాలని ఎంఎల్ఏ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌ను గురువారం గ్రామస్తులు వినతి పత్రం అందించారు. దీనిపై ఎంఎల్ఏ అశోక్ సానుకూలంగా స్పందించి, త్వరలో సమస్యలకి పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారని మట్ట సురేష్, మన్నే మురళీ తెలిపారు.

ఆలయ నిర్మాణ ప్లాన్ ను వివరిస్తున్న మల్లాడి కృష్ణారావు

త్వరలో వెంకన్న ఆలయ నిర్మాణం

భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి నూతన ఆలయ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభిస్తున్నట్లు పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి, టిటిడి పాలకమండలి సభ్యులు మల్లాడి కృష్ణారావు తెలిపారు. గురువారం ఆలయ ప్రాంగణంలో ఆలయ నిర్మాణ కమిటీ ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలయ నిర్మాణం టీటీడీ పర్యవేక్షణలో రెండు దశలుగా నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు టెండర్ పూర్తి చేసుకుందని శ్రీవారి సేవ ట్రస్టు ద్వారా 3 కోట్లు, భక్తులు విరాళాల నుండి రూ.2 కోట్ల 71 లక్షలు మొత్తంగా 5. 71 కోట్లు టిటిడికి జమ చేసినట్లు తెలిపారు. కాంట్రాక్టర్ నట రాజన్ ఆధ్వర్యంలో 9 నెలల లోపు మొదటి దశ నిర్మాణం పూర్తి చేయాల్సి ఉందని, వారం రోజుల్లో వర్క్ ఆర్డర్ ఇవ్వనున్నట్లు తెలిపారు. రెండవ దశ పూర్తి చేయడానికి మూడు కోట్ల రూపాయలు విరాళాల ద్వారా సేకరిస్తామన్నారు. సమావేశంలో మంచాల సత్యసాయి కుమార్, మల్లాడి శామ్యూల్, గుత్తుల రామారావు, కాపగంటి ఉమాశంకర్, కాదా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ అశోక్ ని కలిసిన రీజెన్సీ ప్రిన్సిపాల్

ఇంటర్ ఫలితాల్లో రీజెన్సీ విద్యార్థుల ప్రతిభ

యానాం పరిధిలోని రీజెన్సీ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ ప్రసాద్ తెలిపారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎంపిసిలో 463 మార్కులతో, ఎ.నివేత, బైపిసిలో 430 మార్కులతో ఎన్ జెస్సికాలు రీజియన్‌లో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. ఇంటర్ సెకండియర్ బైపిసిలో 985 మార్కులతో టి తేజస్విని రీజియన్ టాపర్‌గా నిలిచిందన్నారు. ఆర్.ఉక్తాముల్, వి.శ్రావణి, దీపిక, తన్నై, గీతాంజలి, ప్రేరిత, ప్రియా, మిధుల, ఉదయ సాయి, పూర్ణిమ, కార్తీక్, హేమంత్‌లు అత్యధిక మార్కులు సాధించారన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోకుని కలిసి సత్కరించారు. అనంతరం ఎంఎల్ఎ అశోక్ విద్యార్థినీ విద్యార్థులను, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను, అభినందించారు.

రీజియన్ టాపర్‌గా కామిశెట్టి వీరప్రదీప్తి

ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో శ్రీసాయి జూనియర్ కాలేజ్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ లావరాజు తెలిపారు. సెకండ్ ఇయర్ ఎంపిసిలో కామిశెట్టి వీర ప్రదీప్తి 986 మార్కులతో రీజియన్ టాపర్‌గా నిలిచిందన్నారు. అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ నల్లం నాగబాబు, డైరెక్టర్ నల్లం రాము, అధ్యాపకులు అభినందించారు.

డ్రైయినేజీలను పరిశీలిస్తున్న ఆర్ఎఒ మునిస్వామి

డెంగీ ప్రభావిత పాంతాల్లో ఆర్ఎఒ పర్యటన

డెంగీ ప్రభావిత ప్రాంతాల్లో గురువారం ఆర్ఎఒ మునిస్వామి పర్యటించారు. మెట్టకూరు ఫిషర్మన్ పేట, రమాబాయి నగర్ వాసులు డెంగీ వ్యాధితో ఇబ్బం దులు పడుతున్నారని, చెత్తాచెదారంతో, డ్రెయినేజీలు అస్తవ్యస్తంగా ఉండటం వల్లే దోమలు పేరుకుపోయి డెంగీ వ్యాధి బారిన గ్రామస్తులు పడుతున్నారని ఫిర్యాదులు అందాయి. దీంతో ఆయా గ్రామాల్లో ఆర్ఎఒ మునిస్వామి, మున్సిపల్ కమిషనర్ ద్విజ్ గోయల్, హెచ్ఆర్ స్క్వేర్ సంస్థ సభ్యులతో కలిసి అపరిశుభ్రంగా ఉన్న డ్రైనేజీలను పరిశీలించారు. పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ఓల్డ్ ఏజ్ హెూమ్ ఆధ్వర్యంలో గ్రామాల్లో బ్లీచింగ్, పొగ గొట్టం ద్వారా దోమల నివారణకు చర్యలు చేపట్టారు.

సమాజమార్పులో సంపాదకుల పాత్ర కీలకం

ప్రజాశక్తి - కాకినాడ

సమాజానికి మార్పునకు ఉపయోగ పడే వార్తలను అందించడంలో సంపాదకుల పాత్ర అత్యంత కీలకమని కాకినాడ జెఎన్‌టియుకె ఉపకులపతి డాక్టర్ జివిఆర్ ప్రసాద్‌రాజు అన్నారు. క్యాంపస్ సెనేట్ హాలులో గురువారం ఎడిటర్స్ అసోసియేషన్ ఆవిర్భావ లోగో ఆవిష్కరణ మహెూత్సవాన్ని విసి ప్రసాదరాజు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసాద్ రాజు మాట్లాడుతూ విలేకరులు సేకరించిన వార్తలను ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజాహితానికి ఉపయోగపడే విధంగా మార్పు చేయడంలో పత్రిక సంపాదకుల పాత్ర చాలా కీలకమన్నారు. ఆవేశ పూరిత వార్తలు రాయవద్దని, ఆలోచన పూర్వకంగా రాసి మన్ననలను పొందాలని విసి సూచించారు. అనంతరం విసి ప్రసాద్‌రాజు సమక్షంలో ఎడిటర్స్ అసోసియేషన్ లోగోను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘాలు, యూనియన్ నాయకులు పురె శ్రీనాథ్, వల్లూరు నానాజీ, కే జయశ్రీను, శ్రీధర్ పితాని

లోగోను ఆవిష్కరిస్తున్న విసి ప్రసాదరాజు

రాము, పిఎస్ఎం కృష్ణంరాజు, డి అంజిబాబు, పెంటపాటి చంద్రశేఖర్, ఎం.శివరామకృష్ణ, డి మోహన్, జి శోభన్‌బాబు, దుర్రాని, వర్మ, వి దుర్గారావు, వైసీపీ నాయకులు జె.రామశర్మలు సలహాలు సూచనలు అందజేశారు. అనంతరం సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణపై చర్చించి సలహాలను తీసుకున్నారు.

అధికార పార్టీ సత్కరించడం మంచి సంప్రదాయం

ఎంఎల్‌సి చిక్కాల

ప్రజాశక్తి - కాకినాడరూరల్

ఎంఎల్‌సిగా పదవీ విరమణ చేయనున్న తనను అధికార పార్టీ తరఫున మంత్రులు దాడిశెట్టి రాజా, సిదిరి అప్పలరాజు, మాజీ మంత్రి కురసాల కన్నబాబు, స్థానిక ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు సత్కరించడం రాజకీయాలలో మంచి సంప్రదా యమని ఎంఎల్‌సి చిక్కాల రామచంద్రరావు ఆనందం వ్యక్తం చేశారు. రమణయ్యపేట ఎపిఐఐసి కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంఎల్‌సి చిక్కాల రామచంద్రరావు ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్‌పి సమావేశంలో చైర్ పర్సన్, జడ్‌పిటిసి సభ్యులు కూడా తనను సత్కరించడం అభినందనీయమని అన్నారు. తన కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు త్రికరణ శుద్ధిగా ప్రజలకు సేవ చేస్తానన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్ ఉంగరాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కుల, మతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా మెలిగే ప్రజా సేవకుడు చిక్కాల రామచంద్రరావు అని అన్నారు. నియోజకవర్గంలో అడుగడుగునా ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టడంతో తాళ్ళరేవు ఎంఎల్ఏగా ఐదుసార్లు, మంత్రిగా రెండుసార్లు సేవలు అందించారని అన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వర రావు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఏదో చేయాలనే తపనతో పనిచేసిన నిరాడంబర

ఎంఎల్‌సి చిక్కాలను సన్మానిస్తున్న అడబాల ట్రస్ట్ సభ్యులు

రాజకీయ నేత చిక్కాల అని తెలిపారు. ట్రస్ట్ చైర్మన్ అడబాల రత్న ప్రసాద్ మాట్లాడుతూ సమకాలీన రాజకీయ నాయకులలో చిక్కాలది ఒక ప్రత్యేక స్థానమని అన్నారు. కార్యక్రమంలో రవిశంకర్ పట్నాయక్, చింతపల్లి సుబ్బారావు, ఓం నమశ్శివాయ, రేలంగి బాపిరాజు, డాక్టర్ శిరీష, అడబాల సత్యనారాయణ, పార్థసారథి, రాఘవరావు పాల్గొన్నారు.

వనమహెూత్సవంలో మొక్కలు నాటుతున్న దేవస్థానం అధికారులు

సత్య దేవుని మాన్యాల్లో వనమహోత్సవం

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం సత్యదేవుని మాన్యంలో దేవస్థాన అధికారులు వేల సంఖ్యలో మొక్కలు నాటి వనమహెూత్సవం నిర్వహించారు. గురువారం అన్నవరం జాతీయ రహదారి పక్కన సత్యదేవుని డిగ్రీ కళాశాల సమీపంలో భూముల్లో స్వామి నిత్య వైదిక పూజలకు అవసరమయ్యే మారేడు, జమ్మి, తులసి వంటి వివిధ రకాల సుమారు 500 మొక్కలు నాటించారు అదేవిధంగా త్వరలో 10 గ్రామాల్లో దేవస్థానం సంబంధించిన సుమారు 100 ఎకరాల భూముల్లో కూడా ఈ విధమైన మొక్కలు నాటించేందుకు ప్రణాళిక కూడా సిద్ధం చేస్తున్నామని ఇఒ ఆజాద్ స్పష్టం చేశారు

పైడా వింగ్స్ ప్రారంభిస్తున్న అతిథులు.

పైడా వింగ్స్ 2కె23 ప్రారంభం

ప్రజాశక్తి- తాళ్లరేవు

పైడా విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించే పైడావింగ్స్ 2కె.23 గురువారం సోషల్ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ జె. రంగలక్ష్మి దేవి, చైతన్య విద్యా సంస్థల ఎజిఎం. ఎం.హరిప్రసాద్ లు జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా మెగా టెక్నికల్, స్పోర్ట్స్, అండ్ కల్చరల్ ఫెస్ట్ రెండు రోజులు నిర్వహిస్తున్నట్లు చైర్మన్ సత్యప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా జె. డి. రంగలక్ష్మి మాట్లాడుతూ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు గ్రూప్స్ ప్రేపరషన్ కి సంబంధిచి సందేహాలను నివత్తి చేశారు. ఈ సందర్భంగా సెక్రటరీ శ్రీరామ్ దంపతులు అతిథులను దుశ్శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ నిత్యాశ్రీరామ్, డీన్ వీరభద్రరావు, రవీంద్రారెడ్డి, సూర్య ప్రకాష్, కేశవ్, సురేష్ ఇంజినీరింగ్, ఫార్మసీ, డిగ్రీ, డిప్లొమా అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దస్తావేజు పడిపోయినది

నా క్లయింట్, తూ॥గో॥జిల్లా, రాజమహేంద్రవరం అర్బన్ కాపురస్తురాలు **మన్నె వెంకట సుబ్బారెడ్డి గారి భార్య మన్నె హేమలత గారు** నాకు ఇచ్చిన సంజాయిషీపై ఈ ప్రకటన జారీ చేయడమైనది.

నా క్లయింట్ రి.స. నెంబర్ 669/2 లో పాలచర్ల గ్రామం, రాజానగరం మండలం, తూ॥గో॥జిల్లాలో గల భూమిని కొంతమంది రైతులతో కలిసి ఇండ్ల ప్లాట్లుగా విడదీసి, పాలచర్ల గ్రామపంచాయితీ ద్వారా డి. టౌన్ & కంట్రీ ప్లానింగ్, హైదరాబాద్ వారిచే డి.వి. 30-01-1992 సం॥ము తేదీన ఎల్.పి. నెంబర్: 37/93 రు, లే-అవుట్ ప్లాన్ ప్లాట్ నెంబర్: 35 ను, మన్నె వెంకట సుబ్బారెడ్డి గారి వద్ద రిజిష్టర్ **దస్తావేజు నెంబర్ 10240 ఆఫ్ 2013, తేదీ: 04-12-2013** న, విక్రయము పొంది, రాజానగరం ఎస్.ఆర్.ఒ.లో రిజిష్టర్ చేయించుకున్న దస్తావేజును రాజమహేంద్రవరం క్వారీ సెంటర్ నుండి దేవీచౌక్ సెంటర్‌కు సదరు దస్తావేజులు తీసుకుని జిరాక్స్ నిమిత్తం దివి. 24-04-2023 సం॥ము తేదీన ఉదయం సుమారు గం॥ 11.00 ని॥లకు మోటార్ సైకిల్‌పై వెనుక సీటులో కూర్చుని, సదరు దస్తావేజును తీసుకుని వెళ్ళుచుండగా మార్గ మధ్యలో సదరు దస్తావేజు పడిపోయినది. ఎంత వెదికినను నా క్లయింట్‌కు దొరకలేదు. సదరు దస్తావేజు ఎవరికైనను దొరికినచో నాకు వెంటనే తెలియజేయండి.

అల్లంకి రఘురామ్
అడ్వకేట్ & నోటరీ
పెద్దవీధి, జాంపేట, రాజమండ్రి
సెల్: 9247465589

నిధుల్లేక గ్రామాభివృద్ధి శూన్యం

మండల సమావేశంలో కాండ్రకోట సర్పంచ్ ఆవేదన

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రజా ప్రతినిధిగా గ్రామాభివద్ధికి పాటుపడాలని అనుకుంటున్నా పంచా యతీల్లో నిధులు లేవని గ్రామంలో అభివృద్ధి శూన్యమని ఈ పరిస్థితిలో గ్రామ స్వరాజ్యం ఎలా సాధ్యమవుతుందని కాండ్రకోట సర్పంచ్ మాకిరెడ్డి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఎంపిపి పెంకే సత్యవతి అధ్యక్షతన జరిగిన పెద్దాపురం మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీలో నిధులు లేక గ్రామ పరిధిలో అభివద్ధి పనులు చేయలేకపోతు న్నామన్నారు. ఇదివరకు చేసిన పనులకు కూడా బిల్లులు మంజూరు కావడం లేదన్నారు. అభివద్ధికి సంబంధించి మంజూరైన పలు పథకాల నిధులు వెంటనే మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు. తిరుపతి ఎంపిటిసి కుంచే బుచ్చిరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సంపూర్ణంగా తాగునీటినందించేందుకు ప్రారంభించిన జల జీవన్ మిషన్ పనులు నిలిచిపోవటంతో తమ గ్రామంలో తాగునీటి సమస్య ప్రారంభమైందన్నారు. వెంటనే ఈ పనులు ప్రారంభించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జడ్పిటిసి గవరసాన సూరిబాబు, ఎంపిపి పెంకే సత్యవతి లు మాట్లాడుతూ ప్రస్తుత వేసవిని దృష్టిలో పెట్టుకుని మండల పరిధిలోని 23 గ్రామాల్లో ఏ గ్రామంలోనూ మంచినీటి సమస్య లేకుండా అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ సభలో వివిధ శాఖల అధికారులు మండల పరిధిలో చేస్తున్న అభివద్ధి పనులను వివరించారు. సమావేశంలో ఎండిఒ కరక హిమ మహేశ్వరి, వైస్ ఎంపిపి మిరియాల రాజా, ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ జి.ఉష, ఆర్డబ్ల్యూఎస్ జెఇ అప్పలరాజు, సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీల కార్యదర్శిలు పాల్గొన్నారు.

ఆత్మస్థయిర్యంతో సేవలు అందించాలి

ప్రజాశక్తి - కాకినాడ

నర్సింగ్ వృత్తిలో ఉన్న మహిళలు సేవాభావంతో, ఆత్మస్థయిర్యంతో సేవలు అందించాలని ఎంపి వంగా గీత అన్నారు. రాష్ట్రంలోనే మొదటిసారిగా కాకినాడ అపోలో ఆసుపత్రి యాజమాన్యం ఆధ్వర్యంలో గురువారం ఇన్ఫెక్షన్లు వాటి నివారణ, రోగి సంరక్షణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలపై నర్సింగ్ అవగాహనా సదస్సు డి కన్వెన్షన్ హాలులో నిర్వహిం చారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపి మాట్లాడుతూ రోగులకు సేవలు అందించడంలో వైద్య సేవలలో నర్సులు ప్రధాన పాత్ర పోషిస్తారని కొనియాడారు. మహిళలుగా ఏ సమస్య వచ్చినా తనను సంప్రదించాలని సూచించారు. అపోలో సిఇఒ ఐ. వి.రమణ మాట్లాడుతూ ఇన్ఫెక్షన్ కంట్రోల్, ప్రివెన్షన్, రోగి సంరక్షణ పద్ధతులు గురించి తెలియజేయడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమ న్నారు. అపోలో డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పిపి.ఛటర్జీ, డాక్టర్ జేసన్,

ఎంపి గీతను సత్కరిస్తున్న అపోలో డైరెక్టర్ మధుకర్ రే

ఇండియన్ అనస్తీషియల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ ఎస్.చక్రరావు, జిజిహెచ్ మాజీ సూపరింటెండెంట్ డా.ఎ ఎస్. కామేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఆర్.రమేష్, నర్సింగ్ అండ్ మిడ్వైఫరీ కౌన్సిల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బి. వల్లి తదితరులు ప్రసంగించారు. అపోలో నర్సింగ్ డైరెక్టర్ కెప్టెన్ మధుకర్ రే, రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు 500మంది

పోస్టల్ బాండ్ పోయినది

ముమ్మిడివరం మండలం, తానేలంక గ్రామస్తులైన బడుగు మేరీ రత్నం, భర్త: మోషే కు చెందిన పోస్టల్ బాండ్ పోయినది. పోస్టల్ బాండ్ నెంబర్: R-AP-VP-EA 194015. ది. 10-03-2023వ తేదీన బైక్‌పై తానేలంక నుండి ముమ్మిడివరం వస్తుండగా మార్గ మధ్యంలో పోస్టల్ బాండ్ పోయినది. దొరికినవారు ఈక్రింద తెలిపిన అడ్రస్‌కు అందజేయగలరు.

బడుగు మేరీ రత్నం
W/o. మోషే, డో.నెం. 6-107
చిన్నపేట, తానేలంక
ముమ్మిడివరం-533216
సెల్: 98484 57511

In the Court of the Principal Senior Civil Judge, Kakinada
S.O.P. No. 6/2023

Between:
1. Balagam Satyanarayana, S/o. late Ramaswamy, age 58 yrs, D.No. 4-164, Ramalayam Street, Patha Gaigolupadu, Kakinada.
2. Balagam Venkata Ramana, S/o. late Ramaswamy, age 55 yrs, D.No. 9-245/3, Beside MDO Office, Ramanayyapeta, Kakinada.
...Petitioners
AND
Nil **...Respondents**

పై నెంబరు కేసులో పిటిషనర్లు పై నెంబరు కోర్టులో Sri Balagam Appalaraju గారు చనిపోయినందున అతని యొక్క State Bank of India, Ramachandrapuram Branch, S.B. A/C No. 30196454355 లో ఉన్నటువంటి Rs. 4,56,194-72/- (Rupees Four Lakhs, Fifty Six Thousand One Hundred and Ninety four and seventy two paisa) పై నెంబరు పిటిషనర్లకు ఇప్పించవలసిందిగా పై నెంబరు కోర్టులో వారి వారసులు సక్సెషన్ సర్టిఫికెట్ ఇప్పించుమని పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో ఎవరికైన ఏవిధమైన అభ్యంతరములున్నచో **ది. 12-05-2023వ తేదీన పై నెంబరు కోర్టులో ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరై మీయొక్క ఆక్షేపణలు తెలియజేసుకోవలసిందిగా యావన్మందికి తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
పి.వి.భావన్నారాయణ, అడ్వకేట్
డో.నెం. 1-5-21, కొండయ్యపాలెం
కాకినాడ, సెల్: 9848294280

29న మండపేట కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - మండపేట

స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం 29వ తేదీ శనివారం 11 గంటలకు జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ పతివాడ నూకదుర్గారాణి తెలిపారు. ఈ సమావేశానికి కౌన్సిల్ సభ్యులు, అధికారులు విధిగా హాజరు కావాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సమావేశంలో చర్చించబోయే అంశాల అజెండాను విడుదల చేశారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని మడికి పోలింగ్ కేంద్రాన్ని గురువారం తాహశీల్దార్ ఐపి.శెట్టి పరిశీలించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో ఉన్న 62 పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నామన్నారు. మార్పు చేర్పులపై కలెక్టర్‌కు నివేదిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఒలు సూర్యప్రకాష్, సుదర్శన్, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

ప్రజాశక్తి–పెరవలి

మండలంలోని కానూరు విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మతుల కారణంగా శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఇఇ బి.వీరభద్రరావు తెలిపారు.ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు కానూరు, కానూరు అగ్రహారం, నడుపల్లి, ఉసులుమర్రు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరి ఉండదని తెలిపారు.

అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాశక్తి–రామచంద్రపురం

రామచంద్రపురం పురపాలక సంఘ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గురువారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో పలువురు మున్సిపల్ చైర్మన్ గాదంశెట్టి శ్రీదేవికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోలమూరి శివాజీ, సత్తిబాబు, దోమ్మలపాటి మీనా ప్రియాంక, లోవరాజు, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

50 మందికి దంత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - సీతానగరం

రఘుదేవపురంలో డాక్టర్ సత్యం రమేష్ బాబు ఆసుపత్రిలో గురువారం నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరంలో 50 మందికి వైద్య సేవలందించారు. డాక్టర్ సత్యం రమేష్ బాబు, రాజమండ్రికి చెందిన శ్రీ సాయిరాం డెంటల్ ఆసుపత్రి నుంచి డాక్టర్ రామ్ కుమార్, డాక్టర్ శ్రీలేఖ రోగులను పరీక్షించి, ఉచితంగా మందులు అందజేశారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన వారిని పలువురు ఈ సందర్భంగా అభినందించారు. ఈ వైద్య శిబిరంలో సుధాకర్ ఈర్పిన, పరిమి వెంకటకృష్ణ, వై.వెంకటనారాయణ, కాండ్రు సుబ్బారావు, సత్యం రామకృష్ణ, కాండ్రు విశ్వనాథం, పరిమి రవి, వాసు, పిహెచ్‌సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శెట్టిబలిజ సంఘం అధ్యక్షునిగా సాయిబాబు

ప్రజాశక్తి - ఆలమూరు

మండల శెట్టిబలిజ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా సూర్యారావుపేటకు చెందిన మాజీ సర్పంచ్ కాలా సాయిబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం సూర్యారావుపేటలో జరిగిన మండల సమావేశంలో సంఘ కమిటీని ఎన్నుకున్నారు. సెక్రటరీగా గుత్తుల నాగరాజు, ఉపాధ్యక్షులుగా చెల్లబోయిన సింహాచలం, ట్రెజరర్ గా గుత్తుల విజయరాజు, జాయింట్ సెక్రటరీగా కుడిపూడి ధర్మరాజు, జాయింట్ ట్రెజరర్ గా గుత్తుల పవన్, గౌరవ సలహాదారులుగా యనమదల నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

బిజెపితో దోస్తీకి బాబు తహతహ

ప్రజాశక్తి–రాజమహేంద్రవరం

అధికారంలోకి వచ్చిన వెంటనే కర్ణాటక, తెలంగాణలో ముస్లిముల రిజర్వేషన్లు రద్దు చేస్తామని ప్రకటించిన బిజెపితో దోస్తీకి చేయి చాపి చంద్రబాబు నీచ రాజకీయానికి పాల్పడుతున్నారని వక్ఫ్ బోర్డ్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ ఆరిఫ్ విమర్శించరాఉ. జాంపేటలోని తన కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా తన స్వార్థం కోసం ముస్లిం మైనార్టీల ప్రయోజనాలను పణంగా పెట్టడానికి ఎప్పుడూ వెనకాడరని, మతతత్వ బిజెపితో చెలిమి చేసేందుకు అర్రులు చాచే విధంగా ఆయన చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని చెప్పారు. తాను అధికారంలో ఉండగా మైనార్టీల సంక్షేమాన్ని ఏనాడూ పట్టించుకోని చంద్రబాబు ఎన్నికలు సమీపిస్తున్న వేళ తన సెక్యులర్ ముసుగును తొలగించి మతతత్వ నైజాన్ని బహిర్గతం చేసుకున్నారని దుయ్యబట్టారు.

జిల్లా జడ్జిగా సునీత గంధం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లా జడ్జిగా సునీత గంధం గురువారం జిల్లా కోర్టులో బాధ్యతలు స్వీకరించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిజిస్ట్రార్ విజిలెన్స్ విభాగం నుంచి ఇక్కడికి ఆమె బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకూ జిల్లా జడ్జిగా బాధ్యతలు నిర్వర్తించిన ప్రత్యూష కుమారి బదిలీపై వెళ్లారు. నూతన జడ్జిని కలిసి అధికారులు, సిబ్బంది, న్యాయవాదులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి–కడియం

కడియం కూరగాయల మార్కెట్ వద్ద దొడ్డా శ్రీను జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు దొడ్డా బాబి, దొడ్డా తాతాజీ గురువారం చలివేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా మాజీ ఎంపీ గిరజాల స్వామి నాయుడు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు పాల్గొన్నారు. గిరిజాల బాబు మాట్లాడుతూ దొడ్డా శ్రీను సమాజ సేవలో ముందుండేవారిని, వారి కుమారులు కూడా మంచి కార్యక్రమాలు చేయడం ఎంతో సంతోషం అన్నారు.

LAND FOR SALE

గురజనాపల్లి గ్రామం తాలూక ఉప్పలంక పంచాయతి ఏరియాలో **Survey No. 95/1 - 6679 Square yards** భూమి అమ్మకమునకు కలదు. ఆసక్తికరమైన పార్టీలు మాత్రమే సంప్రదించవలెను.

సెల్: 7799479888

పోస్టల్ బాండ్ పోయినది

ముమ్మిడివరం మండలం, తానేలంక గ్రామస్తులైన బడుగు మోషే, తండ్రి: తాతయ్య చెందిన పోస్టల్ బాండ్ పోయినది. పోస్టల్ బాండ్ నెంబర్ R-AP-VP-EA 194016. ది. 10-03-2023వ తేదీన బైక్‌పై తానేలంక నుండి ముమ్మిడివరం వస్తుండగా మార్గ మధ్యంలో పోస్టల్ బాండ్ పోయినది. దొరికినవారు ఈక్రింద తెలిపిన అడ్రస్‌కు అందజేయగలరు.

బడుగు మోషే
S/o. తాతయ్య, డో.నెం. 6-107
చిన్నపేట, తానేలంక
ముమ్మిడివరం-533216
సెల్: 98484 57511

పురపాలక సంఘ కార్యాలయం, మండపేట

ఆర్.ఓ.సి. నెం. 84/2022-A1 — ది.27-04-2023

బహిరంగ వేలం నోటీసు

మండపేట పురపాలక సంఘమునకు చెందిన బురుగుంట చెరువు వద్ద మొదటి అంతస్తు నందు 1(SC), 5, 6, 7, 8 మున్సిపల్ పాత మార్కెట్ వద్ద మొదటి అంతస్తు నందు 1, 7 మరియు మున్సిపల్ ఆఫీసు ఎదురుగా IDSMT వద్ద 4, 10, 25 (ST) షాపులకు గెజిట్ 14/2013, ది.11-02-2013 నిబంధనల మేరకు స్వాధీనపరచిన కాలము నుండి 3 సంవత్సరముల కాలమునకు లీజుకు ఇచ్చుటకు ది. 06-05-2023వ తేదీ శనివారం ఉదయం 11.00 లకు పురపాలక సంఘ కార్యాలయము నందు బహిరంగ వేలం నిర్వహించబడును. సదరు వేలం నందు పాల్గొనదలచిన వారు ప్రథమ ధరావత్తు మరియు వేల్యూషన్ ధృవపత్రములతో వేలం నందు పాల్గొనవచ్చును. మిగిలిన వివరములు ఆఫీసు పనివేళలలో రెవెన్యూ విభాగం నందు స్వయంగా తెలుసుకొనవచ్చును.

సం/- **కమిషనర్,** మండపేట పురపాలక సంఘం

పిటిషను ప్రకటన

మహారాజశ్రీ పెద్దాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి సముఖమునకు
ఐ.ఏ. 121/2021
ఓ.యస్. 164/2021

వాది/ పిటిషనర్: గోకిన శివబాబు
ప్రతివాదులు/ రెస్పాండెంట్లు:
దొడ్డపునేని నారాయణరావు వగైరా
2వ ప్రతివాది/ 2వ రెస్పాండెంట్లు:
బేతిన రవీంద్రనాథ్, తండ్రి: వెంకటరాజు, 73 సం॥లు, వ్యాపారం, డోర్ నెం. 16-1-37/బి, బేతినవారి వీధి, సామర్లకోట, సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా.

పై నెంబరు దావాలో ఇంజక్షన్ ఇప్పించుమని పరిహారం నిమిత్తం మీ పయిన పై కోర్టులో వాది అనువారు పిటిషను దాఖలు చేసినందున అందుకు ఆక్షేపణలు తెలియజేయుటకు మీరు పై కోర్టు వారి ఎదుట **ది. 08-5-2023వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** హాజరు కావలెను. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియజేయడమైనది.

వాది తరపు అడ్వకేట్
సి.ఎస్.శ్యామసుందరమూర్తి (శ్యామ్)
అడ్వకేట్, డోర్ నెం.16-4-2, పల్నాటివారి వీధి
పెద్దాపురం, సెల్: 9849364451

దావా సమను ప్రకటన

మహారాజశ్రీ పెద్దాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి సముఖమునకు
ఓ.యస్. 164/2021

వాది: గోకిన శివబాబు
ప్రతివాదులు:
దొడ్డపునేని నారాయణరావు వగైరా
2వ ప్రతివాది:
బేతిన రవీంద్రనాథ్, తండ్రి: వెంకటరాజు, 73 సం॥లు, వ్యాపారం, డోర్ నెం. 16-1-37/బి, బేతినవారి వీధి, సామర్లకోట, సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా.

పై నెంబరు దావా పరిహారం నిమిత్తం మీ పయిన పై కోర్టులో వాది అనువారు దావా దాఖలు చేసినందున అందుకు ఆక్షేపణలు తెలియజేయుటకు మీరు పై కోర్టు వారి ఎదుట **ది. 08-5-2023వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** హాజరు కావలెను. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియజేయడమైనది.

వాది తరపు అడ్వకేట్
సి.ఎస్.శ్యామసుందరమూర్తి (శ్యామ్)
అడ్వకేట్, డోర్ నెం.16-4-2, పల్నాటివారి వీధి
పెద్దాపురం, సెల్: 9849364451

In the Court of Honourable Principal Junior Civil Judge at Rajamahendravaram
O.S. No. 365/2022

Between:
State Bank of India, RASMECCC & SARC, Danavaipeta, Rajahmundry, Rep. by its Manager **...Plaintiff**
Vs
M/s. Siri Kirana & General Stores, Rep. by its Proprieties, Revu Madhavi, D.No. 68-8-3, Gandhipuram-4, Rajahmundry - 533103.
...Defendant

SUMMONS

Please take notice that the above plaintiff filed the suit against you for recovery of an amount Rs. 1,48,994/- together with subsequent interest and other reliefs. The above suit stand posted **to 01-05-2023** for your appearance either in person or through a pleader on the above mentioned date in the said court **at 10.30 A.M** to answer the claim, failing which the matter will be disposed off as per law.

KANDUKURI SRINIVAS
SBI Panel Advocate
Rajamahendravaram
Cell: 9059549017